# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
సోమవారం | 17 | జూలై | 2023 | పేజీలు : 8


## ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలి : కలెక్టర్



**ఖమ్మం, జూలై 16(మనం బ్యూరో):** ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని, వాటి వివరాలను వాట్సప్ ద్వారా పంపాలని వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సంవత్సరానికి జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు తదితర అంశాలు ఇందులో ప్రదర్శించవచ్చని, వాటికి సంబంధించిన ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణ నాలుగు ఫోటోలు, ఆరు వ్యాఖ్యలతో ఆసక్తి గల వారు 9100678543 నెంబర్కు వాట్సప్ ద్వారా వృత్తి, ఊరి పేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలన్నారు. ఆవిష్కరణలు ఆగస్టు 5 లోగా పంపాల్సివుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ‘రేగా’ కాలినడకన పర్యటన

### ప్రజలతో ముఖాముఖి
### సమస్యల పరిష్కారానికి భరోసా



**మణుగూరు, జూలై 16 (మనం న్యూస్):** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు కాలినడకన విస్తృతంగా పర్యటించారు. గడపగడపకు వెళ్లడమే కాదు ప్రతి గడపలోని గుండెను తాకేలా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు వెళ్లారు. స్థానిక ప్రజలతో ముఖాముఖి ఏర్పాటు చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రజలతో స్వయంగా వారి దగ్గరికి వెళ్లి ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నానని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గ్రామాలలో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్ కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు .ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నాని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి వారితో చర్చించారు. పేదలకు భరోసా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పినపాక నియోజకవర్గం లోని అన్ని మండలాలలో కోట్లాది రూపాయలతో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.

## ఎక్కడ చెత్త అక్కడే..

- త్వరలోనే సమస్యకు పరిష్కారం
- రంగంలోకి దిగిన సర్పంచ్, పాలకవర్గ సిబ్బంది
- సీజనల్ వ్యాధులు దరిచేరకుండా అరికడదాం
- సంత మార్కెట్లో ఉన్న చెత్తను శుభ్రం చేసిన సర్పంచ్
- నేటి నుండి గ్రామాల్లో చెత్తను తొలగిస్తాం..





**చర్ల, జూలై 16(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాలుష్యం లేని వాతావరణాన్ని, గ్రామాల్లో పట్టణాలలో, వీధుల్లో క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమాల ద్వారా బంగారు తెలంగాణ అనే చక్కటి మాటను బాటగా మార్చాలనే సంకల్పంతో కంకణం కట్టుకున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. గత కొద్ది రోజులుగా చేపట్టిన పంచాయతీ కార్మికులకు సమ్మె నేటికీ 11 రోజులు పూర్తికావస్తున్న పంచాయతీ కార్మికులకు ఇప్పటివరకు శుభవార్త చెప్పలేదని పంచాయతీ కార్మిక సంఘాలు దీక్షను రోజులవారీగా కొనసాగిస్తూనే ఉన్నారు. వీరి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రతిపక్ష పార్టీలు పలు సంఘాల నాయకులు సమ్మెకు మద్దతు ఇవ్వడం జరిగింది.

**గ్రామాలలో, ఇళ్లల్లో పేరుకుపోయిన చెత్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని 26 గ్రామ పంచాయతీల కార్మికులు చేపట్టిన 5లో..

## పరిశోధనల వైపు మత్తు వైద్యులు దృష్టి సారించాలి

### అనస్తీషియాలజిస్టు ముగింపు సదస్సులో వక్తలు



**ఖమ్మం, జూలై 16(మనం బ్యూరో) : :** వైద్య రంగంలో నిత్యం ప్రతి విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న మత్తు వైద్యులు పరిశోధనల వైపు దృష్టిసారించి భవిష్యత్తులో వచ్చే పలు వ్యాధులకు వైద్యం అందించేవిధంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుని వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు తెలిపారు. ఆదివారం మమత ఆసుపత్రిలోని డెంటల్ కళాశాల : ప్రాంగణం పువ్వాడ ఆడిటోరియంలో అనస్తీషియాలజిస్టు ఎనిమిదవ రాష్ట్ర స్థాయి ముగింపు కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. వైద్య రంగంలో మత్తు వైద్యుల పాత్ర మరువలేనిదన్నారు. వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వైద్యాన్ని అందించడంతో పాటు భవిష్యత్తులో వచ్చే మరిన్ని వ్యాధులకు వైద్యం ఎలా అందించాలో ముందస్తు తమ ఆలోచనలకు అనుగుణంగా నూతన పరిశోధనల వైపు దృష్టిసారించి వాటిని అందిపుచ్చుకోవడంతో పాటు రోగులకు వైద్యాన్ని అందించి ప్రాణదాతలు కావాలన్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తీషియాలజిస్టు సదస్సు ఖమ్మంలోని మమత ఎడ్యుకేషనల్ సొసైటీ కేంద్రంగా చేసుకుని నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఖమ్మం కేంద్రంగా మరిన్ని సదస్సులకు వేదిక కావాలని వారు కోరారు. దేశంలో మత్తు వైద్యులు వైద్య సేవలను అందించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇదే తరహాలో పోటీ పడుతూ మత్తు వైద్యులు వైద్యాన్ని అన్ని వర్గాల ప్రజలకు సులభతరంగా అందేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మత్తు వైద్యులు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైద్యాన్ని అందించేలా తమ వంతు పాత్ర పోషించాలన్నారు. వైద్యాన్ని వ్యాపార ధృక్పథంతో కాకుండా సామాజిక స్పృహతో అన్ని వర్గాల ప్రజలకు అందేవిధంగా తమ దంతుగా కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వరంగంతో పాటు ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న వైద్యులు మానవతా దృక్ప పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు వైద్యం అందేలా పాటుపడాలన్నారు. మత్తు వైద్యులు ఇతర వైద్యుల వలే రాణిస్తున్నారని భవిష్యత్తలో కూడా ఇదే విధానాన్ని అవలంభిస్తూ సేవలను అందించాలని కోరారు. ముగింపును పురస్కరించుకుని అతిథులను మెమోంటోలతో సత్కరించారు. ఐఎస్ఏ ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ బాగం కిషన్ రావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో వివిధ రాష్ట్రాలకు చెందిన 800 మంది వైద్యులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో అనేక అంశాలపై చర్చాగోష్ఠి, సెమినార్లు నిర్వహించి భవిష్యత్తులో మత్తు వైద్యులు ఇతర వైద్యుల వలే వైద్య సేవలు ఎలా అందించాలి అనే అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికను సైతం రూపొందించి వాటికి అనుగుణంగా మత్తు వైద్యులు పనిచేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఏ జాతీయ కార్యదర్శి డాక్టర్ సుక్మింధరిత్ సింగ్ ఆట్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ . రత్నాకర్, డాక్టర్ ఎం. రామకృష్ణారెడ్డి సెక్రటరీ డాక్టర్ టి. సురేష్ ఛైర్మన్ రవి, ఎం. వెంకటేశ్వరరావు, మమత ఆసుపత్రి ప్రిన్సిపాల్ అనిల్కుమార్, ఐఎస్ఏ సభ్యులు చింతల కిషన్, పంకజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు అండగా నిలిచిన కాంగ్రెస్



**బూర్గంపహాడ్, జులై 16 ( మనం న్యూస్):** పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. బూర్గం పహాడ్, సారపాక ప్రాంతాలలో తలపెట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపింది. కార్మికులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మిడియం సూరమ్మకు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత నివాళి



**బూర్గంపహాడ్, జూలై 16 (మనం న్యూస్) :** మండలంలోని సోంపల్లి గ్రామ పంచాయతీ బుడ్డగూడెం గ్రామంలో గల మిడియం శ్రీను మాతృమూర్తి మిడియం సూరమ్మ దశ దిన కర్మ కు జెడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఆమె వెంట వేపలగడ్డ సర్పంచ్ కుంజ్జ చిన్నబాయి, గ్రామాకమిటి అధ్యక్షులు శ్రీను, వార్డు మెంబర్ కనుకు సీతయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధనుగురి నాగేశ్వరావు, ఇరుగు చంటి, దస్తగిరి, తదితరులు ఉన్నారు.

## శాఖాంబరి అవతారంలో ముత్యాలమ్మ తల్లి



**దమ్మపేట, జూలై 16(మనం న్యూస్) :** దమ్మపేట మండలం పట్వారి గూడెం లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లికి శాకాంబరి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు పరిటాల నాగచక్రధర్ రావు మాట్లాడుతూ గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు పరిటాల నాగచక్రధరరావు కార్యదర్శి రాంబాబు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జంగాల రాము సభ్యులు చీమకుర్తి గంగరాజు సేగు వెంకట సత్యం సేగు శ్రీను వంకాయల సూరిబాబు పుల్లూరి మనోహర్. పైడి ఆదిలక్ష్మి పరిటాల ఈశ్వరి షేపు దివ్యశ్రీ చీమకుర్తి లక్ష్మి సేగు భారతి జంగాల రత్నావతి దుపకుంట్ల శ్యామల సత్తెనపల్లి శ్రీదేవి మణికంఠ వెంకటేశ్వరరావు శ్యామా తేజస్వి భావన మాధురి తదితరులు క్లబ్ సభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు అందరూ పాల్గొన్నారు. పూజారి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ శాఖాంబరి ఉత్సవాలు నిర్వహించడానికి సహాయ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు



## సహ విద్యార్థికి ఆర్థిక సహాయం

**దమ్మపేట, జూలై 16(మనం న్యూస్) :** దమ్మ పేటకు చెందిన కందుకూరి రామాచారి ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబానికి రామాచారి తో చదువుకున్న స్నేహితులు ఆసరాగా నిలిచారు. వారంతా చేయి చేయి కలిపి 58 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రామాచారి భార్య పద్మజా కుమార్తె నీలిమాకు అందజేశారు. ఈ పైకాన్ని కుమార్తె నీలిమకు ఫిక్స్డ్ డిపాజిట్ గా చేయించారు. ఈ సహాయాన్ని అందజేసిన వారిలో యార్లగడ్డ ఈశ్వరరావు సీతారాం బాబు మహేశ్వరరావు సత్యనారాయణ ప్రభాకర్ విశ్వనాథం బాలస్వామి రావుల శ్రీనివాసరావు రాయల నాగేశ్వరరావు నారాయణ వెంకటేశ్వరరావు తాండ్ర సుబ్బారావు దారా శ్రీనివాసరావు లక్ష్మణరావు రాము శ్రీనివాస చారి ఉన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (మనంప్రతినిధి) :** నేడు బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించింది కాబట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు డిఆర్ఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం లేనందున ప్రజలు కలెక్టరేట్ కు రావొద్దని ఆయన సూచించారు.

# సింగరేణి స్వచ్ఛత పక్వాడ 2023 విజేతల ఎంపిక



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (మనంప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జూన్ నెల 16 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టబడినటువంటి స్వచ్ఛత పక్వాడ 2023 కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అన్ని ఏరియాలను భాగస్వాములుగా చేస్తూ బొగ్గు మంత్రిత్వ శాఖ వారి మార్గదర్శకాల ప్రకారం పరిసరాల పరిశుభ్రత , శుభ్రమైనటువంటి మంచినీరు , శుభ్రమైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ , మరుగుదొడ్ల యొక్క పరిశుభ్రత , పర్యావరణ సమతుల్యత , మొక్కలు నాటడం మరియు వర్షపు నీటిని ఒడిసిపట్టేటువంటి నిర్మాణం తదితర కార్యక్రమాలపై అన్ని ఏరియాలలో గనులు , విభాగాలలో నిర్వహించినటువంటి స్వచ్ఛత పక్వాడా కార్యక్రమానికి సంబంధించినటువంటి ఫోటోలు మరియు వీడియోలను కార్పొరేట్ లో ఏర్పాటు చేయబడినటువంటి ఆరుగురు సభ్యుల యొక్క కమిటీ పరిశీలించి విజేతలను నిర్ణయించడం కోసం సమావేశం అవడం జరిగింది . ఇందులో అన్ని ఏరియాలనుంచి స్వీకరించబడినటువంటి ఫోటోలు మరియు వీడియోల ఆధారంగా మరియు కేంద్ర ప్రభుత్వం బొగ్గు మంత్రిత్వ శాఖ వారి నుంచి వచ్చినటువంటి యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా చేశారా లేదా అనే అంశంపై ఆధారపడి విజేతలు నిర్ణయించడం జరిగింది. కంపెనీ వ్యాప్తంగా చేపట్టినటువంటి స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో ఐదుగురు విజేతలను నిర్ణయించడం కోసం మార్గదర్శకాలు ఉన్నందున ఐదు ఏరియాలను కమిటీ ఎన్నుకోవడం జరిగింది . అన్ని ఏరియాల ఫోటోలు మరియు వీడియోలను నిశితంగా పరిశీలించిన తర్వాత శ్రీరాంపూర్ ఏరియాని ఓవరాల్ కేటగిరీ కింద ఉత్తమ స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం నిర్వహించినటువంటి ఏరియాగా నిర్ణయించడం జరిగింది . తరువాత వరుసగా మణుగూరు , ఆర్జి 2 , కార్పొరేట్ మరియు బెల్లంపల్లి ఏరియాలను తర్వాతి నాలుగు ఉత్తమ ఏరియాలుగా కమిటీ నిర్ణయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిఎం ఎన్విరాన్మెంట్ మరియు కన్వీనర్ జేవీఎల్ గణపతి , జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్ సి కట్టా బసవయ్య , జిఎం ఎడ్యుకేషన్ వెంకటేశ్వరరావు , జిఎం హెచ్ ఆర్ డి మరియు కార్పొరేట్ ఏరియా కోఆర్డినేటర్ బిహెచ్ వెంకటేశ్వరరావు , ఏసీఎంవో సుజాత , ఏజీఎం ( పర్సనల్ ) వెల్ఫేర్ కే శ్రీనివాసరావు , ఎస్ఈ సివిల్ రాజేంద్ర కుమార్ , డిప్యూటీ మేనేజర్ ( ఎన్విరాన్మెంట్ ) ఫజల్ రెహమాన్ మరియు ఇతర అధికారులు , ప్రతినిధులు , ఎన్విరాన్మెంట్ మరియు హెచ్ ఆర్ డి, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు .

# ఎలక్ట్రీషియన్(ట్రైనీ) అంతర్గత అభ్యర్థుల కు వ్రాత పరీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (మనంప్రతినిధి):** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఎలక్ట్రీషియన్ (ట్రైనీ) కేటగిరీ 1 పోస్ట్ ల ను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. సంస్థలో '79' ఖాళీలకు గాను అర్హులైన '159' అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '144' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగిందని అధికారులు తెలిపారు. సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె. బసవయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె. బసవయ్య, జిఎం విజిలెన్స్ కే.ప్రసాద రావు, చీఫ్ సెక్యూరిటీ సిహెచ్. శశి ధర రాజు, డిజిఎం పర్సనల్ ధన్ పాల్ శ్రీనివాస్, పి.వేణు గోపాల రావు, డివై.పిఎం నాగేశ్వర రావు,మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి శారద మరియు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.





## బోనాలు వేడుకల్లో పాల్గొన్న తాటి

### చిన్నారులకు క్రికెట్ కిట్లు అందజేత

**అన్నపురెడ్డిపల్లి, జూలై 16( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలోని అంకమ్మ తల్లి దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పిల్లలు మంచి అలవాట్లు చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవాలని, ఆటలు ఆడటం వల్ల మంచి ఆరోగ్యంగా ఉండవచ్చని, క్రికెట్ ఆడటం వల్ల మంచి ప్రతిభ కనబరిస్తే జాతియ స్థాయి క్రికెట్ జట్టులో అడే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు భీముడు, వనమా గాంధీ, చెరుకు రవి, పెద్దారపు నాగరాజు, చెల్లా రమేష్, పానుగంటి రాఘవులు, రాంబాబు, అజారుద్దీన్,కోటి పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం మున్సిపాలిటీ 1వ వార్డ్ బూడిది గడ్డ లోని శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో పాల్గొని, అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, అమ్మవారి దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని అని అమ్మవారిని వేడుకొనన్నట్లు ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఎమ్మెల్యే వనమా వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, కౌన్సిలర్లు అంబుల వేణు, విజయ్, సత్యనారాయణ చారి, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య బిఆర్ఎస్ నాయకులు తాండ్ర శీను మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటియుసి పోరాట ఫలితంగానే వేతనాల పెంపు హామీ

## - హామీలు విస్మరించి మరో ఉద్యమానికి ఉసిగొల్పొద్దు : సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (మనంప్రతినిధి) :** ఏఐటియుసి దశలవారిగా చేపట్టిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు అమలుకు హామీ ఇచ్చిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. ఏఐటియుసి జిల్లా కార్యాలయం శేషగరిభవన్లో ఆదివారం జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా స్థాయి జనరల్బాడీ, విజయోత్సవ సభ జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సాబీర్ పాషా మహిళా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యాహ్న భోజన కార్మికులకు రూ.3వేల గౌరవ వేతనం చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించి, జీవోను విడుదల చేశారని, ఆ జీవో అమలుకు నోచుకోకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పరిస్థితిలో చట్టబద్ధంగా సమ్మె నోటీసు జారీచేసి వారం రోజులుగా నిరవధిక సమ్మెకు శ్రీకారం చుట్టామని, ఈ సమ్మె ఫలితంగానే జూన్ నెల నుంచి రూ.3వేల వేతనం అమలు చేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఈ హామీని అమలు చేయడంతోపాటు గత ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన జీవో ప్రకారం పెంచిన బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, వంటకు



కావాల్సిన నిత్యావసరాలు, గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, అదేవిదంగా కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, భీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ వంట కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి కార్మికులను మోసం చేసి మరో ఉద్యమానికి ఉసిగొల్పొద్దని సూచించారు. సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుత్తుల సత్యనారాయణ, నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు వేల్పుల మల్లికార్జున్, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసుల పుష్పావతి, సత్తెనపల్లి విజయలక్ష్మి, ప్రభావతి, మంగ, క్రాంతి, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు మాధవిరెడ్డి మద్దతు

**తిరుమలాయపాలెం, జూలై 16 (మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండల పంచాయతీ కార్మికుల సమ్మెకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు కరోనా సమయంలో తమ ప్రాణాలను పణం గా పెట్టి ప్రజలకు ఎంతో సేవ చేశారని, గ్రామ పరిశుభ్రత ఒక సేవా ధ్రుకృధంతో చేస్తున్నారని అన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించబడే వరకు వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అన్నారు. అనంతరం పంచాయితీ కార్మికులు చేపట్టిన వంటా వార్పు కార్యక్రమం లో కార్మికులతో కలసి పాల్గొన్నారు .ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుల గురునాధ రావు, అద్దంకి కోటయ్య చారీ,ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు కనుదుల పద్మనాభ రెడ్డి,మాచారపు శ్రీనివాస్, అల్లం వీరారెడ్డి, యువజన కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల నాయకుడు బేతంపూడి మధు,కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, కూసుమంచి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుక్కల హనుమంత రావు,తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు గుగులోత్ వీరన్న, దారావత్ నాన్య, గుగులోత్ వెంకన్న,కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు..

### దరిపల్లి సైదులకు నివాళి

ఖమ్మం రూరల్ మండలం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన వనజీవి రామయ్య కుమారుడు ధరిపల్లి సైదులుకు రామసహాయం మాధవీ రెడ్డి నివాళులర్పించారు. రెడ్డిపల్లి వెళ్లి సైదులు గారి పార్థివ దేహం పైన పూలమాల ఉంచి వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందుల పద్మనాభ రెడ్డి, మాచారపు శ్రీనివాస్, అల్లం



వీరారెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, ఖమ్మం రూరల్ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు బేతంపూడి మధు, కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకుడు కోటయ్య చారి, కూసుమంచి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి తదితరులు ఉన్నారు,.

### కమ్మ కోమటి మన్మధ రావు కు మాధవీ రెడ్డి నివాళులు

పాలేరు నియోజకవర్గం తిరమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనేత ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కమ్మ కోమటి మన్మధరావు స్వర్గస్థులు అయినారు., ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి స్వర్గీయ మన్మధ రావు దస దిన కర్మ కార్యక్రమము నకు హాజరు అయ్యి మన్మధ రావు చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రఘడ సానుబూతి ని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామకూరి శ్రీనివాస రావు, రావురి యాకయ్య, సయ్యద్ మధార్, దారావత్ నాన్య, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, అద్దంకి కోటయ్య చారి, కూసుమంచి మండల ఎస్సి సెల్ నాయకుడు ఉల్లోజు తిరుమలేష్,యువజన కాంగ్రెస్ కూసుమంచి మండల నాయకుడు ఎల్లావుల రవి తదితరులు ఉన్నారు

# గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న ఫ్లెక్సీలను ఆవిష్కరించిన సండ్ర

**సత్తుపల్లి టౌన్, జులై 16 ( మనం న్యూస్ ) :** రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పార్టీ తమ స్వరూపాన్ని బయటపెడుతూ రైతన్నలకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలని ఉచిత విద్యుత్ అవసరం లేదని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టనున్న కార్యక్రమాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక ఆలోచనలు ఎండగట్టేలా నినాదాలతో కాంగ్రెస్ పాలలో రైతు కష్టాలను కళ్ళకు కట్టే విధంగా ఉన్న ఫోటోలతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన ఏర్పాటు చేయనున్న1000 ఫ్లెక్సీల కార్యక్రమం సందర్భంగా ఫ్లెక్సీలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. సత్తుపల్లి



నియోజకవర్గంలోని అన్ని రైతు వేదికల వద్ద పది రోజులు పాటు రైతులతో సమావేశాలు, అన్ని పట్టణాల్లో మండల కేంద్రాల్లోని కూడళ్ళలో హోర్డింగ్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.

# మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

## - మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా

## -ఈ నెల 20 వ వరకు దరఖాస్తు ల స్వీకరణ

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (మనంప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పేద మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లు పొందడానికి ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షులు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతీ నియోజక వర్గానికి వంద చొప్పున 5 నియోజక వర్గాల్లో ఐదు వందల కుట్టు మిషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు. దరఖాస్తు చేయడానికి తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలని, ఒక వేళ తెల్ల రేషన్ కార్డు లేని వారు గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు , పట్టణ ప్రాంతంలో 2 లక్షల ఆదాయ దృవీకరణపత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంల ద్వారా పొంది యుండి, 21 నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. అర్హులైన ఆసక్తి కలిగిన మహిళలు తమ ఆధార్ కార్డ్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, తెల్ల రేషన్ కార్డు, కనీసం అయిదో తరగతి పాసైన సర్టిఫికెట్ ఉండి అదే విధంగా టైలరింగ్ నందు శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ముస్లిం ,సిక్కులు , బౌద్దులు , జైనులు , పార్శీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరాలకై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం నందు సంప్రదించాలని సూచించారు. ఒంటరి, వితంతు, విడాకులు పొందిన నిరుపేద మహిళలకు తొలి ప్రాధాన్యత కల్పిస్తారని అన్నారు . ఇతర వివరాలకై 8520860785 నంబర్ కు సంప్రదించాలని అన్నారు.



# గంజాయి స్మగ్లర్లను పట్టుకున్న ఎక్సైజ్, ఎన్ఫోర్మెంట్ అధికారులు

**చర్ల జూన్ 16 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుండి గంజాయిని ఎగుమతి చేస్తున్నట్టు సమాచారం తెలుసుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రంగంలోకి దిగారు . వివరాల్లోకి వెళ్తే ఎన్ఫోర్స్మెంట్ కు అందిన సమాచారంతో పాల్వంచ లో ఒక ప్రాంతంలో సిగరెట్లలో గంజాయి పెట్టి సేవిస్తున్నారన్న విషయం తెలుసుకొని ఆ ప్రాంతంలో నిఘా ఉంచి ఆ వ్యక్తిని పట్టుకోవడం జరిగింది. ఆ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు దుమ్ముగూడెం మండలం నల్లబల్లి కి చెందిన వ్యక్తి వద్ద తీసుకున్న అని చెప్పడంతో ఎన్ఫోర్స్మెంట్ పకడ్బందీగా స్కెచ్ వేసి సమాచారం మేరకు ఆ వ్యక్తిని పట్టుకోవడం జరిగింది. ఆ వ్యక్తిని తమదైన శైలిలో ప్రశ్నించగా చర్లలో నుండి నేను తేవడం జరిగిందని ఆ వ్యక్తి దగ్గర ఉంది అని చెప్పగా ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో పాటు జిల్లా అధికారులు ఇద్దరు ఎక్సైజ్ పోలీస్లు చర్ల లో గంజాయి ఎగుమతి చేస్తున్న వ్యక్తిని పట్టుకునే సమయంలో గమనించిన స్మగ్లర్ టూవీలర్ల మీద పారిపోతూ ఉంటే చెజ్ చేసి పట్టుకోవడం జరిగింది. ఇందులో ఎన్ఫోర్స్మెంట్ సీఐ చేతికి స్వల్ప గాయాలు ఐనవి. సదరువ్యక్తి దగ్గర సుమారు నాలుగు కేజీల గంజాయి ఉండటంతో పాల్వంచ తీసుకువచ్చి ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ ఏ ఈ ఎస్ ల తో సమక్షంలో పూర్తిస్థాయిలో ఇంటరాగేషన్ చేసి కేసు గట్టి కోర్టుకు తరలిస్తామని ఏ ఈ ఎస్ తిరుపతి. ఏ ఈ ఎస్ కరంచంద్ తెలియజేశారు.ఎన్ఫోర్స్మెంట్ సీఐ సర్వేషు ముగ్గురు ఎస్ఐలు మిగతా సిబ్బంది తెలియజేశారు. నిందితులు ఎస్ కే మీరా చర్ల గ్రామం,గడిదేష్ జాకబ్ జాయ్ పెద్దనల్లబెల్లి గ్రామం దుమ్ముగూడెం మండలంకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎఈయస్ ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం ,కరణ్చంద్ ఏఈ యస్ కొత్తగూడెం, సర్వేశ్వర్ సీఐ ఎన్ఫోర్స్మెంట్ ,ఖమ్మం నాగేశ్వరావు సీఐ టాస్క్ ఫోర్స్ కొత్తగూడెం,గురునాథ్ సీఐ,సురేష్ ఎస్సై పాల్వంచ,తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా రాంబాబు నియామకం

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా పర్సా రాంబాబు నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నివాసి రాంబాబు. సుదీర్ఘ కాలంగా రెవిన్యూ విభాగంలో పనిచేస్తున్న రాంబాబు, ఏజెన్సీ ఏరియా చట్టాల మీద సమగ్ర అవగాహన కలిగిఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల ఆకాంక్షల ప్రకారం పని చేసి ప్రజల అభిమానం పొందడం కోసం పనిచేస్తాన న్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల సేవ చేయడం తనకు ఎంతో ఇష్టమైనదని, తనపై నమ్మకంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసే భాద్యత అప్పగించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రెవిన్యూ శాఖలో అంచెలంచెలుగా ఎదిగిన రాంబాబు సమర్థవంతమైన అధికారిగా పేరుగాంచారు . గతంలో మహబూబబాద్, ఆసిఫాబాద్ జిల్లాల జాయింట్ కలెక్టర్ గా రాంబాబు విధులు నిర్వహించారు .ప్రస్తుతం నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ భద్రాద్రి జిల్లా జాయింట్ కలెక్టర్ గా బదిలీపై వచ్చారు.



## శాకాంబరిగా భక్తులకు దర్శనం ఇచ్చిన పెద్దమ్మతల్లి



**కారేపల్లి, జూలై16 (మనం న్యూస్):** కారేపల్లిలో కొలువైన పెద్దమ్మ తల్లి ఆదివారం భక్తులకు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చింది. ఆషాడ మాసం ఆదివారం కావడంతో ఆలయం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు మల్లికార్జున శర్మ ఉదయం నుంచి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు రకాల పండ్లు, కూరగాయలు, పూలతో అమ్మవారిని అలంకరించారు. శాఖంబరిదేవి అలంకరణ లో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తన్మయత్వం చెందారు. ఆలయంలోని శివలింగం, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, జంట నాగేంద్రుడు, ఆంజనేయ స్వాములకు భక్తులు పూజలు చేశారు. మనసులో కోర్కెలు కోరుకుని 11 ప్రదక్షిణాలు చేస్తే నెరవేరుతాయని నమ్మకంతో భక్తులు ప్రదక్షిణలు చేశారు.

## ఘనంగా హెూలియా దాసరుల బోనాలు



**కారేపల్లి, జూలై16 (మనం న్యూస్) :** ఆషాడ మాసంలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాలు కోలాహలంగా కారేపల్లి లో నిర్వహించారు. కారేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీ హెూలియా దాసరుల ఆధ్వర్యంలో ఆదివారం బూరుగుకుంట మైసమ్మ, ఎర్ర మారమ్మ తల్లులకు బోనాలు సమర్పించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని అనంతరం అంబలి, పొంగలి నైవేద్యంగా వండుకొని అమ్మవార్లకు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవార్లకు బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొలిచి నైవేద్యాన్ని సమర్పించారు. కాగా కాలనీ మొత్తం ఒకేసారి బోనాల కార్యక్రమం నిర్వహించడంతో చిన్న పెద్ద మహిళలతో పాటు పురుషులు సైతం ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో కన్నుల పండుగగా బోనాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు టంటం వెంకన్న, హెూలియా దాసరుల సంఘం పెద్దలు దానబోయిన పెద్ద సమ్మయ్య, దానబోయిన యాదగిరి,రావుల సమ్మయ్య, దాన బోయిన చిన్న సమ్మయ్య, తెలకలపల్లి సాలయ్య, రావుల వెంకటేష్, దానబోయిన జంపయ్య, కంకణాల సతీష్, టంటం శ్రీను, రావుల వేణు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ప్రముఖ వైద్యులు రాంబాబు



**మధిర, జూలై 16 (మనం న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం కొణిజర్ల లోని పద్మావతి గార్డెన్స్ నందు జరిగిన సాయి ఫ్లెక్స్ ఓనర్ వంగూరి గోపి కుమారుడు పుట్టెంట్రుకలు వేడుకకు ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, రంగా హనుమంత్ రావు, యన్నం కోటేశ్వరరావు, చైర్మన్ కటికల సీతరామి రెడ్డి, దారా బాలరాజు, కర్నాటి రామారావు, యర్రగుంట రమేష్, టీ వీ రెడ్డి, చావలి రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దరిపల్లి సైదులు కి రాయల నివాళి



**తిరుమలాయపాలెం, జూలై 16 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వనజివి రామయ్య పెద్ద కొడుకు దరిపల్లి సైదులు గారి భౌతిక దేహానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గారులి పూల మాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కెళ్ళం వెంకట్ రెడ్డి ముత్తగూడెం గ్రామ సర్పంచ్ భుజెందర్ రెడ్డి లింగ పెద్దశ్రీనివాసరావు ఉపేందర్ రెడ్డి రామాచారి తిప్పిరెడ్డి వీరారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కూసు నరేశ్ రెడ్డి గోపి జయకంత్ గోనె ప్రతాప్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక సేవా సంఘం మండల కమిటీ ఎన్నిక



**ఎర్రుపాలెం, జూలై 16 (మనం న్యూస్):** తెలంగాణ రజక సేవా సంఘం ఎర్రుపాలెం మండలం నూతన కమిటీ ను ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షుడు గా మల్లారపు బాలాజీ,ప్రదాన కార్యదర్శి గా పంతంగి గోపిరాజ్,ఉపాధ్యక్షుడుగా మల్లారపు గోపాలరావు, సహాయ కార్యదర్శి గొల్లపల్లి గోపయ్య, ప్రచార కార్యదర్శి గా శాలిక జీవన్ కుమార్, కోశాధికారి గా గరిడేపల్లి వెంకటలక్ష్మి ఎన్నికైనట్లు తెలియజేశారు.

## దివంగత ఆర్టీసీ ఉద్యోగి దేవమణి పిల్లల కోసం
# లక్ష రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేసిన ఉద్యోగులు
### ఖమ్మం డిపో ఉద్యోగుల ఆర్థిక సహకారం స్ఫూర్తిదాయకం
### -ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు ప్రశంస



**ఖమ్మం, జూలై 16 ( మనం న్యూస్ ) :** అమ్మానాన్నలను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగి దేవమణి పిల్లల కోసం ఖమ్మం డిపో ఉద్యోగులు ఆదర్శవంతమైన,స్ఫూర్తిదాయకమైన ఆర్థిక సహకారం చేశారని అందుకు కారకులైన వారందరినీ ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు అభినందించారు. ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం బస్ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖమ్మం డిపో ఉద్యోగులందరి సహకారంతో జమ చేసిన రు.1,00,000/- (ఒక లక్ష) లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో దేవమణి కుమార్తె పేరు మీద పిక్సుడ్ చేసి అందుకు సంబంధించిన డిపాజిట్ బాండ్ ను దివంగత దేవమణి కుమారుడు ప్రణవ తేజ్,కుమార్తె అశ్విత లకు ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు ఉద్యోగుల అందరి సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మనలో ఒకరిగా ఉండి చనిపోయిన ఉద్యోగిని పిల్లల కోసం మంచి ఆలోచన చేసి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం నిర్వహించారని అందుకు కారకులైన మహిళా ఉద్యోగులు మల్లికాంబ మరియు సలోమి లను ప్రశంసించారు.చనిపోయిన తోటి ఉద్యోగి పిల్లలను ఆదుకోవాలనే మంచి కార్యక్రమానికి సహకరించిన ఖమ్మం డిపో ఉద్యోగులందరినీ ఆయన అభినందించారు.భవిష్యత్తులో కూడా మన తోటి కార్మికులను ఆదుకోవడానికి ఇదే రకమైన స్ఫూర్తితో అందరూ ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.దేవమణి పిల్లలు ప్రణవ తేజ్,అశ్వితలకు ఆర్టీసీ ఉద్యోగుల అందరి అండ,ఆశీస్సులు ఉంటాయన్నారు.పిల్లల చదువులను అడిగి తెలుసుకున్నారు.పిల్లలు బాగా చదివి భవిష్యత్తులో మంచిగా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వారి తాతయ్య కోటయ్య, అమ్మమ్మ నాగరత్నం,బాబాయి శ్రీనివాసరావు,పిన్ని రమ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య,డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు,డ్యూటీ చార్ట్ కంట్రోలర్ ఆకుతోట శ్రీనివాసరావు,కండక్టర్ డ్యూటీ బుకింగ్ ఎడిసి జేవిలు, డ్రైవర్స్ డ్యూటీ బుకింగ్ ఎడిసి మూర్తి,ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ కానిస్టేబుల్ ఉషా,ఉద్యోగుల వెల్ఫేర్ బోర్డు సభ్యుడు దమ్మాలపాటి శ్రీనివాసరావు, ఆర్టీసి కార్మిక నాయకులు పిట్టల సుధాకర్, గుడిబోయిన శ్రీనివాస్, గుండు మాధవరావు,పగిళ్లపల్లి నర్సింహారావు, కిరణ్, రామకృష్ణ మహిళా ఉద్యోగులు అనిత, సరిత,భాగ్యలక్ష్మి,బేబీ,లక్ష్మి,కిరణ్మయి,ఆదిలక్ష్మి,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కవిత్వం నిరంతర యుద్ధం
### ప్రముఖ విమర్శకుడు జి.లక్ష్మీనరసయ్య




**ఖమ్మం, జూలై 16 ( మనం న్యూస్ ) :** సమాజ మార్పుకై చేసే యుద్ధం ఎప్పటికీ ముగింపులేనిదని అనుభూతి ఆలోచనలను సమతౌల్యం చేసుకుంటూ వెళ్ళటమే కవికి ఉండాల్సిన ప్రధాన లక్షణమని ప్రముఖ విమర్శకుడు జి.లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు.. స్థానిక యన్.యస్ .పి లోని వెలాసిటి జూనియర్ కళాశాలలో జాషువ సాహిత్య వేదిక అధ్వర్యంలో మువ్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన గద్దపాటి.శ్రీనివాస్ రచించిన యుద్ధం ముగిసిన పోలేదు పుస్తకావిష్కరణ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ ఖమ్మం సాహిత్య రంగాన్ని శాసిస్తున్న తీరు అభినందనీయమన్నారు. మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ కవులు రచయితలు తాము రాసే వాక్యాన్ని అంటిపెట్టుకుని ఆచరణలో పాటిస్తే సమాజాన్ని ఉన్నతంగా దర్శించగలుగుతామని అన్నారు. గద్దపాటి శ్రీనివాస్ తన కవిత్వంలో చూపిన పరిపక్వత ఆశ్చర్యం ఆనందం కలిగిస్తున్నాయని పుస్తక విశ్లేషణ చేసిన కన్నెగంటి.వెంకటయ్య శ్లాఘించారు. గద్దపాటి.శ్రీనివాస్ రచనలో సామాజిక మార్పును సమానత్వం వైపు ప్రజలు నడవాల్సిన అవసరాన్ని సుస్పష్టం చేశారని వక్తలు లెనిన్ శ్రీనివాస్,కటకోర్ఖ్వుల రమేష్,నామా పురుషోత్తం,అమృతవర్షిణి జయరాజు పేర్కొన్నారు.. జీవితాన్ని తీర్చిదిద్దిన తల్లిదండ్రులు, గురువులకు ఎంతో ఋణపడి ఉన్నానని, తన సాహితీ ప్రయాణానికి అండగా నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు అట్లూరి.వెంకటరమణ, వురిమళ్ళ.సునంద, మనోరమ, తాళ్ళూరి.రాధ, తోట సుభాషిణి, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## దళిత బంధు సాధనకు 17న సదస్సు



**తిరుమలాయపాలెం, జూలై 16 (మనం న్యూస్) :** దళిత బంధు సాధనకై రేపు 17వ తారీఖున జరిగే సదస్సును జయపద్రం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పేర్కొన్నారు. మండలం లోని దమ్మాయి గూడెం గ్రామంలో సిపిఎం విస్తృతస్థాయి సమావేశం కొత్తపల్లి దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శీను మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు తిరుమలాయపాలెం మండలంలో భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా లింకు కాలువలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఎనిమిది గ్రామాలకు పైగా ఇప్పటికీ చెరువులు నిండని పరిస్థితి నెలకొందన్నారు. మండలంలో రైతాంగానికి రుణమాఫీ చేయాలని బ్యాంకులో కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు నాగటి సురేష్ పోట్ల వాసయ్య చిగురుపాటి ఉపేందర్ గోపూజి రవి, దిండు మంగపతి చామకూరి కోటయ్య బోడపట్ల సతీష్ బెజ్జన బోయిన శ్రీను బెజ్జమైన రాంబాబు రమేష్ రెంటాల బాలస్వామి వెంకటనారాయణ నగేష్ కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వ సభ్యుల సమావేశం

**మధిర,జూలై16(మనం న్యూస్):** మధిర మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో 18-07-23న మధిర శివాలయం ప్రాంగణంలో మత్స్య సహకార సంఘం సర్వ సభ్యుల సమావేశం కలదు. ఈ సమావేశానికి సంఘం సభ్యులందరూ హాజరుకావాలని మధిర మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# టిడిపి పట్టణ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**ఇల్లందు, జూలై 16 (మనం న్యూస్):** టిడిపి పట్టణ కమిటీ ప్రమాణస్వీకారం ఆదివారం టిడిపి కార్యాలయంలో జరిగిది. టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కొండపల్లి రాంచందర్ రావు, ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, మండల అధ్యక్ష, కార్యదర్శిలు పాలమాలు బాలకృష్ణ, ఉప్పునూతల రాజేందర్ గౌడ్ సమక్షంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా కొండపల్లి రాంచందర్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పూర్తి స్థాయి కమిటీలు వేసి పార్టీ నిర్మాణం చేయాలని ఆదేశాల జారీ చేశారని, అందులో భాగంగా ఇల్లందు నియోజకవర్గం కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ నియమించి ప్రమాణస్వీకారం చేయించామని తెలిపారు. త్వరలోఇల్లందునియోజకవర్గంలోని గ్రామస్థాయి కమిటీలు పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధం అవుతామని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, రానున్న ఎన్నికల్లో అధిష్టానంతో మాట్లాడి ఇక్కడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని పెట్టి గెలిపించుకోటం లక్ష్యంగా పెట్టుకుంటామన్నారు. పట్టణ



కమిటీ నుండి ప్రమాణస్వీకారం చేసిన వారిలో అయ్యోరి నాగరాజు, నూక వెంకటేశ్వర్లు, మామిడాల భాస్కర్, గోపాలపురం సురేష్, గోరెంట్ల రామయ్య, పసుపులేటి సత్యనారాయణ,కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు గౌరిశెట్టి పురుషోత్తం, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ నాయకులు కార్ నర్సన్న, కంది రవి, సింగూ రమేష్,రత్నకర్,దాసరి గోపాలకృష్ణ బాబు, చింటూ,రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# నీట మునిగిన గాయత్రీ నగర్

## అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలి : మాజీ ఎమ్మెల్యే తాటి

**దమ్మపేట, జూలై 16(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో గాయత్రీ నగరును మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వర్షానికి నీళ్లు ఎటు పోకపోవటంతో చెరువును తలపిస్తుందని అలాగే ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టటం మంచిదేనని కానీ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వాటికి సరైన వంతెనలు ఏర్పాటు చేయకపోవడం వలన నీళ్లు ఎటు పోకపోవటంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలా నీరు నిల్వ ఉండటంతో అనేక రోగాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. అలాగే తక్షణమే అధికారులు స్పందించి నీటిని బయటికి పంపించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకొని తన అనుచరులంటూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం వలన డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పూడిపోయినట్లు స్థానిక కాలనీ వాసులు తెలిపారని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో కాలనీ నీట



మునిగే ప్రమాదం ఉందని ఆయన తెలియజేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి అధికారులపై చర్యలు తీసుకునేలా చేస్తానని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకటరామారావు మురహరి రాంబాబు గట్ల వెంకటేశ్వరరావు పసుమర్తి చిన్నబాబు రమేష్ రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా మండెపూడి

**కారేపల్లి, జూలై16 (మనం న్యూస్) :** తెలుగుదేశం ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధిగా కారేపల్లి గ్రామానికి చెందిన మండేపూడి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కారేపల్లిలో ఆదివారం మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో రాష్ట్రాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్ని రకాల పార్టీ పదవులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. క్రమంలోనే పూర్తిస్థాయిలో ఖమ్మం జిల్లా కమిటీని ఏర్పాటు చేశారని, తనపై నమ్మకం ఉంచి ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, కూరపాటి వెంకటేశ్వర్లు, కనగాల సాంబశివరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామనాథంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన రామనాథంకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రం మరొకసారి బడుగు బలహీన వర్గాల ప్రభుత్వాన్ని కోరుకుంతుందని ఆ దిశగా రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం ప్రభావం స్పష్టంగా కనిపించబోతుందన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు చైతన్యవంతులని తెలుగుదేశం ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు అర్థమైందని అన్నారు. త్వరలో పార్టీ ఆదేశానుసారం సమావేశాలు ఏర్పాటు చేసి స్పష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకుంటామన్నారు. కాగా మండేపూడి శ్రీనివాసరావు నియామకం పట్ల పలువురు మండల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.



# పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**ఏన్కూరు, జూలై 16(మనం న్యూస్):** రాబోవు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బిజెపి తన ఎన్నికల హామీని నెరవేర్చుకోవాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో మాదిగలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఆదివారం ఏన్కూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉన్న పార్టీలకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఎస్సీల్లో ఉన్న 57 ఉపకులాలకు దళిత బంధు వర్తింపజేయాలని కోరారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కొట్టు మిట్టాడుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని దళితులకు న్యాయం చేయాలని, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు పథకం వర్తింప జేయాలని కోరారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ 11 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తుపెల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సగ్గుర్తి కోటేశ్వరరావు మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి, ఉమ్మడి జిల్లా మాదిగ హక్కుల యువసేన అధ్యక్షులు జెర్రిపోతుల నరేష్ మాదిగ, మండల నాయకులు దంసలపూడి ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

# ఎక్కడ చెత్త అక్కడే..

(మొదటి పేజీ తరువాయి)

సమ్మె కారణంగా అన్ని గ్రామాల్లో విధుల్లో పలుచోట్ల చెత్త దర్శనమిస్తున్నాయి. సమ్మె నిర్వహించే ముందు రోజే చెత్తను బయటపడేయవద్దని కార్మికులు చేస్తున్న సమ్మె కారణంగా తమ ఇళ్లలోని చెత్తను బస్తాలల్లో పక్కకు పెట్టండని రోడ్లపై పడి వేయొద్దని పత్రికా ప్రకటనల ద్వారా సోషల్ మీడియా ద్వారా గ్రామపంచాయతీ అధికారులు గ్రామస్తులకు సమాచారం చేరవేశారు. పంచాయతీ కార్మికులకు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సమాచారం లేకపోవడంతో సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీ అధికారులు అదనపు కార్మికుల ద్వారా గ్రామాల్లో ఉండే చెత్తను శుభ్రపరిచేందుకు ఏర్పాటు చేయగా సమ్మెకు దిగిన కార్మికులు అడ్డుకున్న సంగతి తెలిసినదే. పది రోజులు కావస్తుండడంతో ఇంట్లోను గ్రామాల్లో చెత్త పేరుకుపోయింది. ఎన్నిరోజులు ఇంట్లోనే ఉంచాలి,దురువాసన దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వర్షాకాలం ప్రారంభంకావడంతో చెత్తను ఇంట్లోనే ఇంకా కొన్ని రోజులు ఉంచితే వ్యాధులు వచ్చే అవకాశం వుందని కొన్ని గ్రామాల్లో ఇప్పటికే డెంగ్యూ జ్వరం విజృంభిస్తుందని, ఇంకా అనేక రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలియజేశారు.

**రంగంలోకి దిగిన సర్పంచ్ పాలకవర్గ సిబ్బంది**

మండల కేంద్రంలో ప్రజల ఆరోగ్య సమస్యలను దరిచేరకుండా ఆదివారం జరిగే సంతకు కాలినడకన వచ్చే ఆదివాసులకు సంత మార్కెట్లో దుకాణాలు ఏర్పాటు చేసిన చిరు వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మేమున్నామంటూ ప్రతి వారం జరిగే సంత మార్కెట్లో ఆదివారం మేజర్ గ్రామపంచాయతీ కాపుల కృష్ణార్జునరావు తానే స్వయంగా గ్రామపంచాయతీ సంత మార్కెట్ను చీపురు పట్టి చెత్తను తొలగించారు. దీంతో సంత మార్కెట్ లో ఉన్న చిరు వ్యాపారస్తులు దుకాణాలను ఏర్పాటు చేసుకొని ప్రతి వారం జరిగే సంత మాదిరిగానే ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగింది.

**వ్యాధులను అరికడతాం..**

గత పది రోజులుగా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త వల్ల అనేక రకాల జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని మరో రెండు రోజుల్లో గ్రామాల్లో ఉన్న చెత్తను తొలగిస్తామని గ్రామస్తులు చెత్తను రోడ్లపై పడి వేయొద్దని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునురావు సూచించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం చేసే మంచి కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను విరమించుకోమని పలుమార్లు చెప్పిన సమ్మె కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోగ్యమే మాకు ముఖ్యమని అదనపు సిబ్బందిని పెట్టి పనులు చేసే సమయంలో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు అడ్డుపడుతున్నారని రోజురోజుకు గ్రామాల్లో రోడ్లపై చెత్త దర్శనమిస్తుందని ప్రజలకు ఎటువంటి జబ్బులు రాకూడదని ఆలోచనతో చర్ల మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సిబ్బంది ఆధ్వర్యంలో నేటి నుండే చెత్తను తొలగించే కార్యక్రమంను చేపట్టామని ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు,వ్యాధులు వ్యాపించకుండదనే ఆలోచనతో రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఇళ్లల్లో ఉన్న ఎక్కడ చెత్తను అక్కడే ఉంచాలి రోడ్లపై పడివేయద్దని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రజలకు తెలియజేసారు.

# అమరవారి వెంకటేశ్వరరావును పరామర్శించిన ఎంఎల్ఏ సండ్ర

**సత్తుపల్లి టౌన్, జూలై 16 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుల అమరవారి వెంకటేశ్వం రావుని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు జిల్లా



గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జడ్పీటీసీ కుసంపూడి రామారావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, గ్రామా సర్పంచ్ మందపాటి శ్రీనివాస రెడ్డి, గ్రామశాఖ మాదిరాజు వాసుదేవరావు, మండల నాయకులూ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుసంపుడి మహేష్, వీరపనేని బాబీ, పట్టణ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్ మండల నాయకులు హరికృష్ణ రెడ్డి తదితరులున్నారు.

# వనజీవి రామయ్యకు పుత్ర శోకం

## – నివాళ్లు అర్పించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం రూరల్, జూలై 16 ( మనం న్యూస్ ) :** పద్మశ్రీ వనజీవి రామయ్య కుమారుడు దరిపల్లి సైదులు ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో సైదులు మృతదేహాన్ని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి



తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, గొనె భుజంగ రెడ్డి, తిప్పిరెడ్డి వీరారెడ్డి, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ తోనే తెలంగాణకు సముచిత పాలన

## --పథకాల పట్ల ఇంటింటా ప్రచారం



**కారేపల్లి రూరల్, జూలై16 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వైరా నియోజకవర్గ నాయకులు ధారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సీతారాంపురం, కొత్తూరు తండా, చిన్నమడం పల్లి, బస్వాపురం, గాదెపాడు, చింతలపాడు, మోట్ల గూడెం గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ ప్రవేశపెట్టబోయే పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేశారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ కు ఎలక్షన్లో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రశ్నించేసరికి ఆత్మ రక్షణ ధోరణిలో పడిపోయిన టిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పథకాల అమలు నేతి బీరకాయలు నేయి చందంగానే ఉందని ఈ విషయం ఇప్పటికే ప్రజలకు అర్థమైందని రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతారన్నారు. ప్రజాస్వామ్య పాలన కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి అని ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ భద్రునయక్, ఈసం రాములు, కోటి, మాలోత్ శక్య, ధారావత్ రాజు, హీరాలాల్, బిచ్చు, ఈసాల రాంబాబు, ఎస్సీ సెల్ నాయకులు గుండ్ల జగన్నాథం, నాగండ్ల జగన్, బోల్లిపాపారావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పవన్ కళ్యాణ్, ఉన్నం బుద్ధుడు, సిరికొండ రాములు, బుగ్గ సురేందర్, కల్తీ ఆదినారాయణ, ఉప్పునూరి సురేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, భూక్య నాగేశ్వరరావు, సుడిగాలి విష్ణుమూర్తి, భానోత్ దేవిలాల్, రమేష్, ఉపేందర్, పగడయ్య, లక్ష్మీనారాయణ, కోటయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అధ్వర్యంలో సద్దుల సమావేశం

## కుటుంబాలతో పాల్గొన్న బిజెపి నాయకులు



**మధిర,జూలై16(మనం న్యూస్):** స్థానిక ట్యాంక్ బండ్ పై కట్టమైసమ్మ గుడి వద్ద నిర్వహించిన సద్దుల సమావేశంలో మధిర నియోజకవర్గంలో మండలాల నుంచి బిజెపి నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. సంస్థగత విషయాలు, బూత్ కమిటీల నిర్మాణం, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని వారు నిర్ణయించుకున్నారు. అనంతరం ఆటపాటలతో గడిపిన బీజేపీ కుటుంబ సభ్యులు ఎవరికీ వాళ్ళు తెచ్చుకున్న భోజనాలను అందరు కలసి తిని, సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ వివిధ మండల అధ్యక్షులుపాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, ఆలస్యం వరప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులుకుంచం కృష్ణారావు, కొనా నరసింహారావు,సీనియర్ జిల్లా నాయకులు మర్శకట్ల స్వర్ణకర్, బత్తిని నాగభూషణరావు,దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, అధికారప్రతినిధి కనపర్తి ప్రకాష్,మండల ఉపాధ్యక్షులుపెరుమాళ్ళపల్లి మోహనరావు, బత్తిన శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, యువమోర్చ అధ్యక్షులు కుక్కల రాము,రవి చంద్,మేడిద రమేష్, శ్యామ్, శ్రీకాంత్ శేఖర్ రామకృష్ణ,మహిళలుకుటుంబ సభ్యులు, వివిధ మండలాల్ల నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బంగారం మెరుగు పేరుతో మోసం

## కేటుగాళ్ల ఆట కట్టించిన పోలీసులు



**కల్లూరు, జూలై 16 (మనం న్యూస్):** కల్లూరు పట్టణ కేంద్రంలోని శాంతినగర్ కాలనీకి చెందిన ఖమ్మంపాటి రమాదేవి అను వివాహిత పుస్తెలు, తాడు బంగారం మెరుగు పెట్టినట్టు నటించి గిన్నెలో యాసిడ్ పోసి వేడి చేసి పుస్తల తాడు కొంతవరకు కరిగించి దానికి పసుపు పూసి గంట వరకు తీయకూడదని తీస్తే ఇన్ఫెక్షన్ వస్తుందని ఒక పేపర్లో పెట్టి ఆమెకు తిరిగి ఇవ్వడం జరిగింది. ఆమె తర్వాత గంట చూడగా 40 గ్రాము పుస్తెల తాడు కాస్త 14 గ్రాములుగా ఉండడంతో కంగుతున్న రమాదేవి ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. జులై 10 ఉదయం 11 గంటలకు సంఘటన చోటుచేసుకుంది. ఫిర్యాదు చేసిన 24 గంటల లోపు నిందితులను పట్టుకొని కేసు నమోదు చేశారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల లింగాల గ్రామ సమీపంలో అనుమానితులుగా ఇద్దరు వ్యక్తులు సంచరిస్తుంటే గుర్తించి వారిని విచారించారు. చీకో కుమార్, చోటు కుమార్ బీహార్ రాష్ట్రానికి చెందినవారుగా తెలిపారు. యాసిడ్ లో బంగారం కరిగించి అమాయకులను మోసం చేస్తూ తిరిగి బీహార్ కు వెళ్లి ఆ ద్రావణాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటామని తెలిపారు. చీకో కుమార్ పై 2020 లో కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైందని మిగతా రెండు కేసులు,కళ్యాణ్ దుర్గం అనంతపురం రెండు కేసులు, ఆరు ఇతర కేసులు నమోదు అయినట్లు ఏసిపి రామానుజం మీడియా సమావేశంలో తెలియజేశారు. ఏసీబీ రామాంజనేయం మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞప్తి ఇలాంటి మోసగాళ్లు వలలో పడొద్దని తెలిసిన బంగారు షాపులలో బంగారాన్ని మార్చుకోండి అంతేకానీ మోసపూరిత మాటలు నమ్మి ఇలాంటి మోసగాళ్ల మాయమాటలు నమ్మి మీ బంగారాన్ని పోగొట్టుకోవద్దని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ హనోక్, ఎస్సై పూదరి రఘు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్



**బూర్గంపహాడ్, జులై 16 (మనం న్యూస్):** రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అనే బూటకపు మాటలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజి జెడ్పీటీసీ విజయ్ గాంధీ, మాజి ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించారు. రైతుల పేరిట వేలకోట్ల పక్కదారి పడుతున్నాయంటూ రైతులకు మద్దతుగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, కాంగ్రెస్ మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం విద్యార్థినికి ఐఐటీలో సీటు

## ఆనందం వ్యక్తం చేసిన, తల్లిదండ్రులు గ్రామస్తులు



**తల్లాడ, జూలై 16(మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దార నవ్య కర్ణాటక రాష్ట్రంలోని ధర్వాడ ఐఐటి లో సీటు సాధించింది. అన్నారుగూడెం గ్రామానికి చెందిన దారా కృష్ణ, రజిని దంపతుల రెండవ సంతానం ధారా నవ్య. తండ్రి కృష్ణ వ్యవసాయం చేసుకుంటూ తన కూతురు నవ్య ను ఉన్నత చదువులు చదివించాలని సంకల్పంతో, చిన్నప్పటినుండి ప్రోత్సహించినారు. ఒకటి నుండి మూడవ తరగతి వరకు తల్లాడ లోని యూనివర్సల్ పాఠశాలలో విద్యానభ్యసించి, నాలుగో తరగతిలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ వైరాలో సీటు సాధించి నాలుగు నుండి పది వరకు అక్కడే చదివింది. ఇంటర్మీడియట్ హైదరాబాదులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల ఫలక్నుమా లో పూర్తి చేసినది. మొదటి నుండి చదువులో చురుకుగా ఉండే నవ్య నాలుగు నుండి ఇంటర్మీడియట్ వరకు సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో చదివి ఐఐటీలో సీటు సాధించటం పట్ల పలువురు గ్రామస్తులు అభినందించి ఆనందం వ్యక్తపరిచారు. నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన దార నవ్య పల్లెటూరు నుండి కర్ణాటక రాష్ట్రంలోని ధర్వాడ ఐఐటీలో మాథ్స్, కంప్యూటర్ సైన్స్ లో సీట్ సాధించటం ఆనందంగా ఉందని, మరింత ఉన్నత చదువులు చదివి తమ గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**ఖమ్మం, జూలై 16 (మనం న్యూస్):** ముదిగొండ వల్లభి గ్రామానికి చెందిన గంగాధరి సైదులు కు ఈ మధ్యకాలంలో గుండె నొప్పి రావడంతో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయన కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారు. ఈ తరుణంలో వారి ఇబ్బందులు తెలుసుకున్న సైదులు స్నేహితులు శనివారం నాడు ఖమ్మం లో తన సహోదరుడి నివాసంలో ఉంటున్నాడని తెలుసుకొని సైదులుకు అండగా నిలిచారు. ఏన్కూర్ గురుకులంలో 2001వ సంవత్సరంలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థి కావడంతో గురుకుల పూర్వ విద్యార్థి సంఘం కోర్ కమిటీ సభ్యులు గుడిపుడి.కృష్ణయ్య, ఆధ్వర్యంలో అతనికి 30వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుంపల.సునీల్, గొల్లమందల.భాస్కర్, బుద్ధా. రాజారావు, పాపగంటి.పుల్లయ్య పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నెరవేర్చుకున్న ఎమ్మెల్యే సండ్ర

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలేవు రామారావు



**కల్లూరు, జూలై 16( మనం న్యూస్):** నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్రదారిగా అనునిత్యం ప్రజా సంక్షేమ కోరుతూ పనిచేస్తున్న స్థానిక సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు అన్నారు.తాను ఇచ్చిన మాట ప్రకారం మండలంలోని అనేక సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా చెన్నూరు నుండి యర్రబోయినపల్లి వరకు మూడు కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం చేపడతానని ఇరు గ్రామాల ప్రజలకు పలు సందర్భాల్లో అభయమిచ్చిన ఎమ్మెల్యే సండ్ర విపక్షాలకు విమర్శించే అవకాశం లేకుండా రోడ్డు నిర్మాణం పనులు మొదలుపెట్టినట్లు ఆయన తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా పటిష్టమైన రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సంకల్పంతో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిర్మాణ పనులు వేగవంతం చేశారు. సాధ్యమైనంతవరకు అతి త్వరలోనే ఇరు గ్రామాల చిరకాల వాంఛ చిరు వ్యాపారుల ప్రధాన రహదారి పూర్తి చేస్తామని అన్నారు. గత 15 సంవత్సరాలుగా సత్తుపల్లి నియోజకవర్గంలో అలుపన్నది ఎరగకుండా పనిచేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ను నాలుగోసారి కూడా అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అభివృద్ధే ఆయన విజయానికి చిరునామాగా నిలవనున్నదని అన్నారు.

# ఉద్యోగవిరమణ పొందిన జియం కు ఘన సన్మానం



**ఇల్లందు, జూలై 16(మనం న్యూస్) :** కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జి.యం(ఇఎం) ఓసిపి సి.హెచ్.పి గా పనిచేసి జూన్ నెలలో పదవి విరమణ చేసిన వై.గోపాలకృష్ణ మూర్తి కి ఇల్లందు ఏరియా లోని జియం కార్యాలయం నందు జి.యం. జాన్ ఆనంద్ ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్ వోటు జి.యం. మల్లారపు మల్లయ్య, ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, డిజియం(ఫైనాన్స్) వెంకట రామచంద్ర, (డి.జి.యం) కే.విజయ్ భాస్కర్, డిజియం(వర్క్ షాప్) విజయ శేకర్ బాబు, యస్.ఇ(పర్ చేజ్) దిలీప్ కుమార్, యస్. ఇ ( స్టోర్) ఆనంద్, డిజియం(సర్వే) బాలాజీ నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత బీమా చెక్కు అందజేత

**ఇల్లందు, జూలై 16(మనం న్యూస్):** ఇటీవల ఎస్‌పిసి లో పనిచేస్తున్న ఉద్యోగి కొప్పుల నగేష్ ప్రమాదవశాత్తు మరణించడం వలన వారి కుటుంబ సభ్యులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించే బీమా చెక్కును జి.ఎం



జాన్ ఆనంద్ చేతుల మీదగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియాలోని జి.ఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా కార్పొరేట్ శాలరీ ఖాతా కలిగిన ఉద్యోగులకు ప్రమాద బీమాను బ్యాంకు వారు ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నామన్నారు. ప్రతి ఉద్యోగి తమ బ్యాంకు ఖాతాను కార్పొరేట్ సాలరీ ఎకౌంటు గా మార్చుకోవాలని, బ్యాంకు అందిస్తున్న ప్రయోజనాలు పొందాలని తెలిపారు. తదుపరి ఎస్.బి.ఐ బ్రాంచ్ మేనేజర్ ప్రధాన్ ఎస్.బి.ఐ అందిస్తున్న జనరల్ ఇన్సూరెన్స్,లైఫ్ ఇన్సూరెన్స్,యాక్సిడెంట్లు, ఇన్సూరెన్స్, కార్పొరేట్ శాలరీ ప్యాకేజ్, మ్యూచువల్ ఫండ్స్ ఇతర పథకాలు ప్రయోజనాలపై ఉద్యోగులకు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ వోటు జి.యం. మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్ రావు, డిజియం(ఫైనాన్స్) వెంకట రామచంద్ర, అధికారులు అంజి రెడ్డి, నాగేశ్వరరావు, ఏరియా ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథం పాల్గొన్నారు.

## తొర్రూర్ పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి



**తొర్రూర్, జూలై 16( మనం న్యూస్):** స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా తొర్రూరు పట్టణ ప్రజలందరూ స్వచ్ఛందంగా సిటిజన్ ఫీడ్బ్యాక్ లో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ పీ,సరస్వతి అన్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నగరాలు పట్టణాల్లో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని ఉద్దేశంతో కేంద్ర గృహ నిర్మాణ పట్టణ అభివృద్ధి శాఖ ఏటా స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలో సిటిజన్ ఫీడ్ బ్యాక్ కలిగి ఉంది ప్రజాభిప్రాయ సేకరణకు 30% మార్కులు అన్ని మున్సిపాలిటీలు దీనిపై దృష్టి సారించాయన్నారు ఎక్కువ సంఖ్యలో సిటిజన్ ఫీడ్ బ్యాక్ సేకరించే 2016 సంవత్సరం నుంచి స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకు సాధించడానికి పౌరుల స్పందన కూడా కీలకమన్నారు ఇందుకోసం తొమ్మిది ప్రశ్నలు కేటాయించారని ఇంటి నుండి రోజు చెత్త సేకరిస్తున్నారా ఇంట్లోనే తడి చెత్తను పొడి చెత్తను వేరు చేస్తున్నార కాలువలు నాళాలు శుభ్రంగా ఉన్నాయా ఆర్ ఆర్ సెంటర్ గురించి తెలుసా. కమ్యూనిటీ టాయిలెట్ ను ఉపయోగించారా. వీటి నిర్వహణ ఎలా ఉన్నాయి డిజిటల్ మ్యాప్ లో వీటిని కనుక్కోవచ్చని మీకు తెలుసా పరిసరాల పరిశుభ్రత కు ఎలా రేటు ఇస్తారు నగరం మొత్తం పరిశుభ్రతకు ఎలా రేటు ఇస్తారు అనే తొమ్మిది ప్రశ్నలను ఆన్లైన్లో పొందుపరిచారని అన్నారు. మొబైల్ నెంబర్లో నమోదు చేసి ఓటిపి లాగిన్ అయ్యాక వివరాలు నమోదు చేయవలసి ఉంటుందన్నారు అందులో వచ్చిన ప్రశ్నలకు అవును కాదు అనే సమాధానాలు చెప్పాల్సి వస్తుందన్నారు కావున తొర్రూరు పట్టణ ప్రజలందరూ తొర్రూరు మున్సిపాలిటీ మెరుగైన ర్యాంకు కోసం ఈ ఫీడ్ బ్యాక్ సహకరించాలని అన్నారు. ఇ సదవకాశం జులై 7 నుంచి ఆగస్టు 16 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మున్నూరు కాపులు ఐకమత్యంతో సాగాలి

**తొర్రూర్ జూలై 16 (మనం న్యూస్):** మున్నూరు కాపు సంఘం బాధ్యులు ఐకమత్యంతో ముందుకు సాగాలని జలకం శ్రీనివాస్ అన్నారు, ఆదివారం పాటిమీద దేవాలయంలో మున్నూరు కాపు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు సంఘం బలోపేతం కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోవచ్చు అని కాపుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వ్యవసాయమే ప్రధాన వృత్తిగా మున్నూరు కాపు కులస్తులు జీవిస్తున్నారని కాపు బిడ్డలంతా రైతు బిడ్డలని అన్నారు. 23వ తారీకు ఆదివారం రోజున మున్నూరు కాపు నూతన కమిటీని ఎన్నుకొనుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు తిరుమలయ్య. ఆకుల పుల్లయ్య. కొమ్ము దేవేందర్. మూల చంద్రశేఖర్. గడల శ్రీనివాస్. సలుగు నాగన్న. సలుగు నరసయ్య. ఆకుతోట యాకన్న. గాండ్ల వెంకన్న. మారుపెల్లి రవికుమార్. సుకన్య. పాలిశెట్టి శ్రీనివాసరావు. జలకం శివకుమార్. జలకం నవీన్. బల్లకారి సోమయ్య. మలిశెట్టి యాకయ్య. పుప్పాల కిరణ్. తదితరులు పాల్గొన్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి దరఖాస్తు తేదీ పొడిగింపు

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం, జూలై 16(మనం న్యూస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి సంబంధించి దరఖాస్తు తేదీకి ఈ నెల 22 వరకు పొడిగించినట్లు ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఎస్సి విద్యార్థులు 1వ తరగతి నుండి 5వ తరగతి రెసిడెన్షియల్‌కు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యార్థుల ఎంపిక ప్రక్రియ ఈ నెల 25న ఉదయం 11 గంటలకు 1వ తరగతి ప్రవేశానికి, మధ్యాహ్నం 3 గంటలకు 5వతరగతి ప్రవేశానికి జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో లాటరీ పద్ధతిలో జరుగుతుందని తెలిపారు.

## బ్రిలియంట్ కాలేజ్ స్వాగత సంబరాలు

**బూర్గంపహడ్, జూలై 16 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో గల బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ నందు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతఉత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి గురువు దొరికినప్పుడు వారు అనుకున్న లక్ష్యం చేరుకోవడం చాలా తేలిక అవుతుందని తెలిపారు. తనకు బి ఎన్ ఆర్ లాంటి గురువు లభించడం ఎంతో అదృష్టమని తెలిపారు. గత సంవత్సరం ఎంపీసీ విభాగంలో స్టేట్ మార్క్ సాధించిన సిహెచ్ మానస ( 462), డి సుశ్రిత రెడ్డి 460, బైపీసీ విభాగంలో యమ్ కుసుమప్రియ, ఈ సాహితి లను సన్మానించారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యం కలిగి ఉన్న విద్యార్థికి ఉన్నతమైన విద్యాసంస్థ తోడైతే అత్యున్నతమైన ఫలితాలు వస్తాయన్నారు. బ్రిలియంట్ కుటుంబమునకు వచ్చినటువంటి మొదటి సంవత్సరం విద్యార్థులు క్రమశిక్షణతో ఏకాగ్రతతో చదువుకొని గత సంవత్సరం రికార్డును తిరగరాయాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన విద్యార్థుల నృత్యాలు ఎంతగానో అలరించాయి, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు






## ఇల్లందు 24 క్వార్టర్ ఏరియాలో నీటివెతలు

### కార్మిక కుటుంబాలకు ఇక్కట్లు
### నీటి శుద్ధిలోనూ తగ్గిన నాణ్యత ప్రమాణాలు
### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం







**ఇల్లందు, జూలై 16 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి 24 క్వార్టర్ ఏరియాలో గత వారం రోజుల నుంచి వీటి సరఫరా లేక కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఏరియా వాసులందరూ సంబంధించిన అధికారులతో మాట్లాడితే అది ప్రాబ్లం ఇది ప్రాబ్లం ఉన్నదని ఏదో ఒక సాకులు చెపుతూ తప్పించుకుంటున్నారు. గతంలో సింగరేణి నీరంటే మినరల్ వాటర్ తో సమానంగా ఉండేవని, నేడు సుద్ద నీటిని పోలి ఉంటున్నాయని కార్మిక కుటుంబాలు వాపోతున్నాయి. గత వారం రోజుల నుంచి నీళ్లు రాకపోయినా కనీసం కార్మిక వాడల్లో వాటర్ ట్యాంకులతో కూడా సరఫరా చేయడం లేదని, కార్మిక వాడల ప్రజలన్నా కార్మికులన్న సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అధికార యంత్రాంగానికి మాత్రం నీళ్లు సరఫరా చేస్తున్నారు. ఎందుకంటే వాళ్లు అధికారులు కదా కార్మిక వాడలతో వాళ్లకేం పని అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ కార్మిక వాడల్లో నీళ్లు అందేలా చేస్తారని కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి. అధికార యంత్రాంగం స్పందించకపోతే కార్మిక కుటుంబాలు ఖాళీ బిందెలతో జిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపాయి.

## 50 లక్షల రూపాయలతో యాదవ కమ్యూనిటీ హాల్ మంజూరు

### ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యని సన్మానించిన యాదవ సంఘం నాయకులు

**సత్తుపల్లి టౌన్, జులై 16 ( మనం న్యూస్ ) :** యాదవుల శుభకార్యాలు, సమావేశాలు జరుపుకొనుటకు సౌకర్యార్థం, యాదవుల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సత్తుపల్లిలో 50 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంజూరు చేయించారు. మంజూరు పత్రాన్ని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులకు ఎంఎల్ఏ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కి ధన్యవాదాలు



తెలుపుతూ శాలువాతో సత్కరించారు. పేద, సామాన్య ప్రజల ఇండ్లతో జరిగే శుభకార్యాలకు, బస్తీలలో జరిగే సామూహిక వేడుకలకు కమ్యునిటీ హాల్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, జడ్పీటీసీ కుసంపూడి రామారావు, యాదవ సంఘం అధ్యక్షులు దూదిపాళ్ళ నరసింహారావు,తెల్లగోర్ల కృష్ణారావు, గంగుల బాబు, జంగా సత్యనారాయణ, జోనబోయిన రామకృష్ణ, పిన్నిబోయిన శ్రీకాంత్, కర్రీ వెంకటేశ్వరరావు, తొర్లపాటి నాగేశ్వరరావు, మామిళ్ళ కోటేశ్వరరావు, మధు, కొప్పుల చిన్నస్వామి, బడుగు శ్రీకాంత్, గంగుల మోహన్ రావు, కాలసాని గజేంద్రరావు, కొప్పుల నాగేశ్వరరావు, ముసిముక్కు శ్రీనివాసరావు, చిమట రమేష్, జోనబోయిన శివ, నూతలకంటి పెద్దిరాజు, మాగసాని ప్రసాద్, వెంకటేశ్వరరావు, మంద శివసాయి, రాగం సందీప్, తోట నాగరాజు, పాకనాటి హరిబాబు, రాచూరి శ్రీను తదితరులున్నారు.

# గ్రామీణ ప్రజా సేవలో ఆర్ఎంపీ, పీఎంపీలు కీలకం

## – రానున్న రోజుల్లో అన్ని రకాలుగా ఆదుకుంటాం

## – పార మెడికల్ ట్రయినింగ్, సర్టిఫికేట్ల అందజేస్తాం : డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**మరిపెడ, జూలై 16(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించటంలో ఆర్ఎంపీలు, పీఎంపీల పాత్ర కీలకమైనదని, వారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు వారి ఆరోగ్యా రక్షణకు అహర్నిషలు కృషి చేస్తారని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఓ గెస్ట్ హౌస్ లో నియోజకవర్గ స్థాయి ఆర్ఎంపీ, పీఎంపీలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కాలంలో నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమం అందించానని, ప్రజల దీవెనలతో మరో వారు ఎమ్మెల్యేగా కొనసాగుతానన్నారు. ఈ సారి కూడా ఆర్ఎంపీలు, పీఎంపీలు తనకు మద్దతు ఇవ్వాలని, భవిష్యత్ లో మీకు అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక్షంగా ప్రజలతో మమేకమై ఉండే ఆర్ఎంపీలు ఎల్లప్పుడు ప్రజల బాగోగుల కోసం పాటు పడతారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆర్ఎంపీల గురించి పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారికి పారమెడికల్ ట్రయినింగ్, అనంతరం సర్టిఫికేట్ అందించే యోచనలో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మెన్



చాపల యాదగిరి రెడ్డి, జిల్లా నాయకులు రామదుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, ఆయూబ్ పాషా, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఆరు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, నియోజకవర్గ గ్రామీణ వైద్యులు మహ్మద్ సర్వర్ పాషా, వంకాయలపాటి తిరుమలరావు, బీఎస్ రాజు, శంకర్, కళాధర్, పూర్ణ చందర్, నారాయణ, దేశగాని కృష్ణ, మల్లేషం, వెంకటేశ్వర్లు, గంధసిరి శ్రీపాల్, ల్యాబ్ వెంకన్న, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహ కూల్చివేతపై ఆర్యవైశ్యుల ఆగ్రహం

## నిందితులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

**మరిపెడ, జూలై 16(మనం న్యూస్):** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని గాంధీ విగ్రహం కూల్చివేతపై ఆర్యవైశ్య సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం ఎస్ఐ పవన్ కూమార్ కు ఫిర్యాదు



చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జాతి పిత విగ్రహం కూల్చి వేయటం హేయనీయమైన చర్యఅని, ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో జరిగిన ఘటనల్లో స్పందించక పోవటంతో తరచూ ఇలాంటి ఘటనలు పునారవృతం అవుతున్నాయని, నిందితుడిని కఠినంగా శిక్షిస్తే మరోవారు ఇలాంటి చర్యలకు వెనుకాడతారని తెలిపారు. ఫిర్యాదు అందించిన వారిలో ఆర్యవైశ్య మరిపెడ అధ్యక్షుడు తల్లాడ వెంకటరామారావు, పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షుడు ఉప్పల వెంకటేశ్వర్లు, మధు, దారం నాగేశ్వర్ రావు, వంగవీటి భరత్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి సేవలు ఎనలేనివి: రెడ్యానాయక్

**మరిపెడ, జూలై 16(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి మొగిలి వెంకట్ రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని, ఆయన మృతి బాధకరమని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండలంలోని పురుషోత్తమ



యాగూడానికి చెందిన వెంకట్ రెడ్డి అనారోగ్యంతో చనిపోగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వెంకట్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మెన్ కుడితి మహేందర్ రెడ్డి, పద్మశాలీ సంఘం మరిపెడ అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్, పిట్టల శ్రావన్ కుమార్, డా. కళాధర్, తదితరులున్నారు.

# ఆశ వర్కర్లకు అండగా ప్రభుత్వం

## ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



**మహబూబాబాద్, జూలై 16 (మనం న్యూస్):** రాష్ట్రంలో ఆశ వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశ వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు చేస్తున్న శ్రమను సీఎం కేసీఆర్ గుర్తించి పనికి తగిన వేతనం అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని వార్డులలో గ్రామాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు చేయాలని తెలిపారు. డాక్టర్ సీతామాలక్ష్మి మాట్లాడుతూ. వర్షాలు ప్రారంభమైనందున పల్లెల్లో వీధుల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి తగు పరీక్షలు నిర్వహించాలని సూచించారు .ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి గారు,వైస్ చైర్మన్ ఫరీద్ గారు, ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష, బి.ఆర్.ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు మాధవి గారు, ఆశావర్కర్ల జిల్లా అధ్యక్షులు రేణుక, మహేశ్వరి, ఉజ్ ఆసియా, మహమూద, ఆశ వర్కర్లు ఉన్నారు.

# మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బిఆర్ఎస్ శ్రేణులు

**పెద్దవంగర, జులై 16, (మనం న్యూస్):** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా వరంగల్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం రోజున మండలంలోని వడ్డెకొత్తపల్లి



గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి వెంకన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న, మైనారిటీ సెల్ సంయుక్త కార్యదర్శి ఎస్కే సైదులు తదితరులు కలిశారు.

# మండలాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకం

**తొర్రూరు, జులై 16 (మనం న్యూస్):** మండలాభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. ఎంపీపీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం డివిజన్ కేంద్రంలో యువత, అభిమానులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.డివిజన్ పరిధిలోని పెద్ద ముప్పారం గ్రామంలోని అమ్మ ఒడి అనాధ ఆశ్రమంలో ఎంపీపీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.బీఆర్ఎస్ యువ నాయకుడు కిన్నెర సతీష్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు బియ్యం,పండ్లు పంపిణీ చేసి,చికెన్ తో కూడిన భోజనం అందజేశారు.అనంతరం డివిజన్ కేంద్రంలో 3, 4 వార్డుల కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపన్నల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.హనుమకొండలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మర్యాద పూర్వకంగా కలువగా ఎంపీపీ అంజయ్యకు మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో జన్మదినాలు ప్రత్యేకమని తెలిపారు.పుట్టిన ప్రతి వ్యక్తి సామాజిక సేవా కార్యక్రమాలతో సమాజంలో గుర్తింపు పొందాలని సూచించారు.ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని ఎంతమంది హృదయాల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్



రావు సహకారంతో మండలానికి ఇతోధికంగా నిధులు అందుతున్నాయని తెలిపారు.ప్రజా జీవితంలో ఉన్నవారు ప్రజల బాగుకు పాటుపడాలని,ఆ అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.మంత్రి సహకారంతో తొర్రూరును అన్ని రంగాల్లో అగ్ర భాగంలో నిలిపేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ అంకూస్, మడిపల్లి ఉపసర్పంచ్ నలుగురి రామలింగం,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి నాయక్,సిరి హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ సురేష్,బీఆర్ఎస్ యూత్ నాయకులు తూర్పాటి నీలేష్,తూర్పాటి సామెల్, స్థానికులు రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ ఆత్మీయత

**పెద్దవంగర, జులై 16, (మనం న్యూస్) :** జాతీయతే ఊపిరిగా పనిచేస్తున్న బిజెపి కార్యకర్తలు ఆత్మీయతతో కలిసి పనిచేస్తూ అధికారం లక్ష్యంగా పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు పెదగాని సోమయ్య,లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు, ఆదివారం రోజున పెద్దవంగర మండలకేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిజెపి నియోజకవర్గ కార్యకర్తల సద్దుల సమావేశాలను రాష్ట్ర వ్యాప్తంగా టిఫిన్ బైఠక్ పేరుతో 119 నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేస్తే అధికారం సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్, దొంగరి మహేందర్, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శులు సాయిని ఝాన్సీ, పరిపాటి రామ్మోహన్ రెడ్డి, మోడపల్లి సోమన్న,మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఆఫ్జల్ హుస్సేన్,తొర్రూరు అర్బన్ అధ్యక్షులు పల్లె కుమార్, రూరల్ అధ్యక్షులు బచ్చు సురేష్, రాయపర్తి అధ్యక్షులు వడ్లకొండ రవి, కొడకండ్ల మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్, బిజెపి బిజెవైఎం నాయకులు పైండ్ల రాజేష్,తలారి సోమయ్య, ఆనంద్, నవీన్, పెండ్యాల గణేష్, కాగు నవీన్,భాస్కర చారి,నూకల నవీన్,శివప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీల ఆధ్వర్యంలో వనభోజనాలు

**తొర్రూర్, జులై 16 (మనం న్యూస్):**తొర్రూర్ పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్ లో పద్మశాలీలు వనభోజనాలకు తరలి వెళ్లి సందడి చేశారు. వనదేవతకి అందరూ కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....వన భోజనాలు చేయడం అనాదిగా వస్తున్న ఆనవాతి అని అన్నారు. బంధుమిత్రులు, కుటుంబ సమేతంగా చెట్ల మధ్యలో కింద కూర్చొని విస్తర్ల పై భోజనాలు చేసి ఆనందంగా గడుపుతామన్నారు. సమైక్యత భావంతో



కార్యక్రమం జగుపుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండం రమేష్ బుధారపు శ్రీనివాస్ ,కందగట్ల సోమశేఖర్, కస్తూరి పులేందర్, బైరి లక్ష్మీనారాయణ, గడ్డం ఈశ్వర్, కూరపాటి సోమయ్య, కుసుమ సుదర్శన్ చిలకమర్రి రాందాస్ కూరపాటి శ్రీనాథ్ ,జగన్ ,పెండం ప్రేమ్ కుమార్ జంజిరాల రవీందర్ కొండ్లె ఉమేష్, చిలకమరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.